క్లుప్తంగా

కమిటీ ఎన్నిక

భూపాలపల్లి రూరల్: భూపాలపల్లి మండలంలోని నాగారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మహిళ గ్రామ కమిటీని ఎన్నుకున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు సుంకరి రామచంద్రయ్య, మండల నాయకుడు తోట సంతోష్ తెలిపారు. శనివారం నాగారం గ్రామంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో కమిటీని ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. అధ్యక్షురాలిగా భాష బోయిన రేణుక, ఉపాధ్యక్షురాలుగా కొండగొర్ల అక్షిత, కంపె శ్రీదేవి, ప్రధాన కార్యదర్శిగా జేరిపోతుల రవళి, ప్రచార కార్యదర్శులుగా బండం స్రవంతి, మచ్చ కోమల, అధికార ప్రతినిధులుగా స్రవంతి, వసుమతి, కార్య నిర్వాహక కార్యదర్శులుగా శారద, నీలాల నీలక్క తదితర కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నట్లు తెలిపారు.

గుడుంబా స్థావరాలపై దాడులు



మల్హర్: మండలంలోని అడ్వాలపల్లి, దుబ్బపేట గ్రామంలో కాటారం ఎక్సైజ్ అధికారులు శనివారం దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా 20 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకోని, 2600 లీటర్ల చక్కెర పానకాన్ని ధ్వంసం చేశారు. ఈ మేరకు ముగ్గురిపై కేసులు నమోదు చేసినట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాటారం ఎక్సైజ్ సీఐ నరేందర్, సిబ్బంది వెంకటరాజు, కోటేశ్వర్, రామకృష్ణ పాల్గొన్నారు.

ఓటుతో బుద్ధి చెప్పాలి



కాటారం: గత పదేళ్లుగా కేంద్రంలో బీజేపీ, మోదీ ప్రభుత్వం చేపట్టిన నిరంకుశ, ప్రజావ్యతిరేక పాలనకు ప్రజలు ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ (టీపీజేఏసీ) రాష్ట్ర కో కన్వీనర్ రమాదేవి పిలుపునిచ్చారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో టీపీజేఏసీ ఆధ్వర్యంలో కాటారం మండల కేంద్రంలో శనివారం పది రోజుల ప్రచార కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ.. మోదీ, బీజేపీ ప్రజల నిజమైన ఆకాంక్షలను ఎన్నికల ప్రచారంలో తీసుకురాకుండా ముస్లింలు, మంగళ సూత్రాలు లాంటి అంశాలను ప్రస్తావిస్తూ ప్రజలను పక్కదారి పట్టిస్తున్నారని ఆరోపించారు. గత పదేళ్లలో దేశ ఆర్థిక వ్యవస్థ పూర్తిగా దివాళా తీసిందని నిరుద్యోగం, ధరలు అధికంగా పెరిగిపోయాయని పేర్కొన్నారు. కేంద్రంలో బీజేపీ మళ్లీ అధికారంలోకి రాకుండా చిత్తుగా ఓడించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీపీజేఏసీ నాయకులు పీక కిరణ్, అక్కల బాపు, దయ్యం పోచయ్య, వావిళ్ల రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఫిట్స్‌తో ఏఎస్సై మృతి



లక్ష్మణ్‌రావు (ఫైల్)

వాజేడు: ఫిట్స్‌కు గురై సీఆర్‌పీఎఫ్ 39/ఎఫ్ బెటాలియన్‌కు చెందిన ఏఎస్సై దేవరగిరి లక్ష్మణ్‌రావు(45) మృతి చెందిన సంఘటన శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. వాజేడు పోలీస్ స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న ఏఎస్సై భోజనాలు చేసిన తరువాత నిద్రకు ఉపక్రమించే సమయంలో ఫిట్స్ వచ్చింది. పక్కన ఉన్న వారు చూసి ఎస్సై వెంకటేశ్వరరావు సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన వాజేడు ప్రభుత్వ వైద్యశాలకు తరలించి అక్కడి నుంచి ఏటూరునాగారం సివిల్ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో వరంగల్‌కు తరలించారు. అక్కడ వైద్యం అందిస్తుండగా ఏఎస్సై లక్ష్మణ్‌రావు మృతి చెందాడు. లక్ష్మణ్ రావుది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, ప్రకాశం జిల్లా, మద్రిపూడి మండలంలోని చిమట గ్రామం మృతుడికి భార్య ఇద్దరు కూతుర్లు ఉన్నారు.

యువకుడి ఆత్మహత్య

వాజేడు: కుటుంబ కలహాలతో యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. మృతుడి బంధువులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం లక్ష్మీపురం గ్రామానికి చెందిన మడప సదానందం(28) తల్లిదండ్రులు చిన్న తనంలోనే చనిపోయారు. సదానందంను పెద్దమ్మ మదనమ్మ, పెద్దనాన్న కృష్ణయ్యలు పెంచి పెద్ద చేశారు. సదానందం, శిరీష అనే అమ్మాయిని ప్రేమించి రెండేళ్ల క్రితం పెళ్లి చేసుకున్నాడు. ఈ క్రమంలోనే ఇంట్లో కుటుంబ కలహాలు ప్రారంభమయ్యాయి. రెండు రోజుల క్రితం ఇంట్లో గొడవ కావడంతో మనస్తాపానికి గురైన సదానందం శుక్రవారం పురుగుల మందు తాగాడు. బంధువులు హుటా హుటిన వాజేడు అక్కడి నుంచి ఏటూరునాగారం వైద్య శాలకు తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో వరంగల్ ఎంజీఎంకు తరలించగా శుక్రవారం రాత్రి మృతి చెందాడు. ఈ ఘటనపై బంధువులు వాజేడు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

హామీలను విస్మరించిన కాంగ్రెస్

గణపురం: కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించిదని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి తెలిపారు. శనివారం మండలంలోని చెల్పూరు, గొల్లపల్లి, బస్వరాజ్‌పల్లి, జంగుపల్లి, ధర్మరావుపేట గ్రామాల్లో ఆయన పర్యటించి మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటి చేస్తున్న సుధీర్‌కుమార్‌ను భారీ మెజారిటీతో గెలుపించుకోవాలన్నారు. సుధీర్‌కుమార్ గెలుపు అబద్దాల కాంగ్రెస్ పార్టీకి ఒక చెంప పెట్టు కావాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 5 నెలలు గడుస్తున్న ఇచ్చిన గ్యారంటీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తుందన్నారు. కేసీఆర్ నాయత్వంలో తెలంగాణ హక్కులను పరిరక్షించుకోవాలంటే బీఆర్ఎస్ అభ్యర్థులను గెలుపించుకోవాలని ఈ విషయాన్ని ప్రజలు పునరాలోంచు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మోతె కర్ణాకర్ రెడ్డి, జిల్లా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలసాని లక్ష్మీనరసింహ రావు, మండల నాయకులు పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.



భూపాలపల్లి రూరల్: మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

భూపాలపల్లి రూరల్: అమలు కాని హామీలిచ్చి ప్రజలను తప్పుతోవ పట్టించిన కాంగ్రెస్ పార్టీకి ఈ పార్లమెంట్ ఎన్నిల్లో ఓటు ద్వారా బుద్ధి చెప్పాలంటే ఉద్యమ నాయకుడైన వరంగల్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి మారపెల్లి సుధీర్‌కుమార్‌కు ఓట్లేసి అధిక మెజార్టీతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఓటర్లను కోరారు. శనివారం భూపాలపల్లి పట్టణంలోని 20, 21, 22వ వార్డులైన లక్ష్మీనగర్, శాంతినగర్, మెయిన్ రోడ్డులలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్ పర్సన్ సెగ్గం వెంకటరాణి సిద్ధు, వైస్ చైర్మన్ గండ్ర హరీష్‌రెడ్డి, కౌన్సిలర్ ముంజపల్లి మురళీధర్, పీఏసీఎస్ చైర్మన్ మేకల సంపత్‌కుమార్, మాజీ జెడ్పీటీసీ లట్టరాజబాబు, పార్టీనాయకులు నాగుల దేవేందర్, కటుక్నోజుల రాజు పాల్గొన్నారు.



మొగుళ్లపల్లి: ప్రచారం చేస్తున్న నాయకులు



చిట్యాల: కూలీలతో మాట్లాడుతున్న జెడ్పీటీసీ

బీఆర్ఎస్‌తోనే ప్రజలకు న్యాయం

చిట్యాల: రాష్ట్రంలో పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ పార్టీతోనే ప్రజలకు న్యాయం జరిగిందని జెడ్పీటీసీ గొర్రె సాగర్ అన్నారు. శనివారం మండలంలోని జూకల్ గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలతో ఆయన మాట్లాడారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలలో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి సుధీర్ కుమార్‌ను ప్రజలు అత్యధిక మోజార్టితో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఆరేపల్లి మలయ్య, మండల ప్రధాన కార్యదర్శి రవీందర్‌రావు, మాజీ సర్పంచ్ పుట్టపాక మహేందర్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు తిరుపతి, నాయకులు సురేష్, దామెర రాజు, స్వామిదాసు, అన్నం సంతోష్, సాంబయ్య, తిరుపతి, మహేందర్ రెడ్డి, అంజి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటాలి

మొగుళ్లపల్లి: పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలని పార్టీ మండల అధ్యక్షుడు బల్గూరి తిరుపతిరావు అన్నారు. శనివారం మండలంలోని రంగాపురం గ్రామంలో ఉపాధిహామీ కూలీలను బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను విస్మరించి మళ్లీ పార్లమెంట్ ఎన్నికలలో ఓటు అడగడం సిగ్గుచేటని అన్నారు. గ్రామ శాఖ అధ్యక్షుడు కత్తి రాజు, యూత్ అధ్యక్షుడు నరేష్, ప్రధాన కార్యదర్శి రాజు నాయకులు బాపురావు, భాస్కర్ రావు, రాజేశ్వర్‌రావు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడిని నివారించాలి

రేగొండ: వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు ప్రజాప్రతినిధులతో కలిసి అధికారులు సమన్వయంతో పని చేయాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పున్నం లక్ష్మి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని మాట్లాడారు. ఉమ్మడి రేగొండ మండలంలోని అన్ని గ్రామాల్లో తాగు నీటి సమస్య రాకుండా అధికారులు ఎప్పటికప్పుడు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. జూన్ చివరికల్లా మండలంలోని చిన్నకోడేపాక, మడ్తపల్లి చెరువు మరమ్మతు పనులను సంబంధిత గుత్తేదారులతో పూర్తి చేయించాలని ఇరిగేషన్ అధికారులను కోరారు. మండలంలోని చెరువులు, కుంటలు, ప్రభుత్వ భూములలో మొరం అక్రమ తవ్వకాలను అడ్డుకోవాలని లేకుంటే సంబంధిత శాఖ అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శామ్యూల్, జెడ్పీటీసీ సాయిని విజయ, పీఏసీఎస్ చైర్మన్ నడిపెల్లి వెంకటేశ్వర్ రావు, ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రావు, ఎంపీటీసీలు రవిందర్‌రావు, ప్రతాప్‌రెడ్డి, ఐలి శ్రీధర్, హమీద్, రమేష్, స్వప్న, సుజాత, సుమలత, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే సత్యనారాయణరావు

ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి

కాటారం: వేసవి ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నందున ప్రజలు, ఉపాధిహామీ కూలీలు వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మండల వైద్యాధికారిణి డాక్టర్ మౌనిక సూచించారు. మండలంలోని చింతకానిలో ఉపాధిహామీ పని ప్రాంతంలో ఉపాధి కూలీలకు వడదెబ్బ లక్షణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ మౌనిక మాట్లాడుతూ.. వడదెబ్బ తాకినపుడు మొదటగా తీవ్రమైన తలనొప్పి, నాడి వేగంగా కొట్టుకోవడం, నాలుక తడారిపోవడం, శరీరంలో నీటి తీవ్రత శాతం తగ్గిపోవడం మనిషి పాక్షికంగా లేదా పూర్తిగా అపస్మారక స్థితిలోకి చేరే లక్షణాలు ఉంటాయన్నారు. వడదెబ్బ సోకిన వారిని ప్రథమ చికిత్సలో భాగంగా వెంటనే నీడ ప్రాంతంలోకి చేర్చడం, సదరు వ్యక్తి శరీరాన్ని తడి గుడ్డతో తుడవడం, ఉప్పు కలిపిన మజ్జిగ లేదా కొబ్బరి నీళ్లు, గ్లూకోజ్, ఓఆర్ఎస్ కలిపిన నీటిని తాగించాలని సూచించారు. వెంటనే దగ్గరలోని ఆస్పత్రికి తీసుకెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గీత, ఏఎన్ఎం లక్ష్మి, ఆశా కార్యకర్తలు జయప్రద, నాగమణి, ఉపాధిహామీ కూలీలు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న డాక్టర్ మౌనిక, గీత

బీజేపీ, బీఆర్ఎస్‌ను ఓడించాలి

● ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

చిట్యాల: దేశంలో కార్మికుల హక్కులు హరించిపోతున్నాయని ప్రజాసామ్యాన్ని కాపాడుకోవాలంటే ఈ పార్లమెంట్ ఎన్నికలలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలను ఓడించాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శనివారం మండలంలోని గోపాలపూర్ గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా దొమ్మడిపల్లి చెరువు వద్ద పని చేస్తున్న ఉపాధి హామీ కూలీలతో ఆయన మాట్లాడారు. పదేళ్ల పాలనలో రాష్ట్రానికి బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ప్రజలకు చేసింది ఏమి లేదని అన్నారు. వరంగల్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్యను ప్రజలు అత్యధిక మోజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గూట్ల తిరుపతి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మూల శంకర్ గౌడ్, తదితర నాయకులు పాల్గొన్నారు.

కడియం కావ్యను గెలిపించాలి

రేగొండ: కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కడియం కావ్యను గెలిపించాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం కొత్తపల్లిగోరి మండల కేంద్రంతో పాటు సుల్తాన్‌పూర్, జగ్గయ్యపేట గ్రామాలలో ముఖ్య కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ధ్వంసం చేస్తూ, అదాని, అంబానికి కొమ్ము కాస్తున్న మోదీ మరోసారి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని, రిజర్వేషన్లను మారుస్తాడని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సాయిని విజయ, పీఏసీఎస్ చైర్మన్ వెంకటేశ్వర్‌రావు, నాయినేని సంపత్‌రావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుటోజు కిష్టయ్య, ఓంప్రకాశ్, వీరేందర్, ప్రభాకర్, మటిక సంతోష్, పాతపల్లి సంతోష్, రాజు తదితరులు పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న గండ్ర సత్యనారాయణరావు

సీతారాంనాయక్‌ను గెలిపించాలి

గోవిందరావుపేట: మండలంలోని పలు గ్రామాల్లో బీజేపీ నాయకులు మహబుబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి అజ్మీరా సీతారాం నాయక్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు మద్దినేని తేజ రాజు ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. మండల పరిధిలోని పస్రా నాగారం గ్రామ పంచాయతీలో బూత్ నంబర్ 70లో ఇంటింటా ప్రచారం చేస్తూ కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తూ మూడోసారి నరేంద్ర మోదీని ప్రధాన మంత్రి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా గిరిజన మోర్చా ఉపాధ్యక్షుడు సాంసోత్ రాజన్న నాయక్, బూత్ అధ్యక్షులు బుక్క వెంకన్న, హుస్సేన్ నాయక్, శంకర్ నాయక్, రవి నాయక్, గణేష్ లాల్, అశోక్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.



ప్రచారంలో పాల్గొన్న నాయకులు

కాంగ్రెస్ నాయకుల ప్రచారం



మల్హర్: ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



మహాముత్తారం: ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

మహాముత్తారం: మండలంలోని మహబూబ్‌పల్లి, వజినేపల్లి, రేగులగూడెం, సింగంపల్లి గ్రామాల్లో శనివారం ఉపాధిహామీ కూలీల వద్దకు వెళ్లి కాంగ్రెస్ నాయకులు ప్రచారం చేశారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేతిగుర్తుపై ఓటువేసి గడ్డం వంశీని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇనుగొండ వెంకట్‌రెడ్డి, లిగమల్ల దుర్గయ్య, గంట దేవేందర్‌రెడ్డి, ఓలపు శంకర్‌పటేల్, దన్‌సింగ్, నజీర్‌ఖాన్, గుంపుల రామయ్య, పుట్టపాక రాజయ్య, జాడి రాజయ్య, లింమల్ల రాజు తదితరులు ఉన్నారు.

మల్హర్: పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా మండలంలోని మల్లారం, చిన్నతూండ్ల గ్రామాల్లో ఉపాధిహామీ పనులు చేస్తూన్న కూలీల వద్దకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మట్లాడుతూ.. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రోజు వారి కూలి రూ.400 చెల్లించడంతో పాటు 200 రోజుల పని దినలు కల్పించనున్నట్లు కూలీలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితెల రాజయ్య, ఎంపీపీ చింతలపల్లి మల్హల్‌రావు, ఎంపీటీసీ ప్రకాశ్ రావు, మండల రాహుల్, గడ్డం కాంత్రి, లకావత్ సవేందర్, మంత్రి రాజసమ్మయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మొరం టిప్పర్ల పట్టివేత

టేకుమట్ల: మండలంలోని బూర్నపల్లి గుట్ట నుంచి ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా తరలిస్తున్న రెండు మొరం టిప్పర్లను శనివారం పట్టుకుని జరిమానా విధించినట్లు మైనింగ్ ఆర్ఐ రవీందర్ తెలిపారు. ఈ సందర్భంగా వివరాలను వెల్లడించారు. ఎలాంటి అనుమతులు లేకుండానే బూర్నపల్లి గుట్ట నుంచి పలు ప్రాంతాలకు అక్రమంగా మొరాన్ని తరలిస్తున్నారనే సమాచారం మేరకు తనిఖీలు చేపట్టామన్నారు. అందులో భాగంగానే బూర్నపల్లి నుంచి వెళ్తున్న రెండు టిప్పర్లను పట్టుకుని ఒక్కో వాహనానికి రూ.5వేల జరిమానా విధించినట్లు తెలిపారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా మళ్లీ కొనసాగిస్తే వాహనాలను సీజ్ చేస్తామని తెలిపారు. ఆయన వెంట సిబ్బంది ఉన్నారు.

విస్తృతంగా వాహనాల తనిఖీ



రేగొండ: తనిఖీ చేస్తున్న పోలీసులు



కాటారం: బస్సును తనిఖీ చేస్తున్న సీఐ



కాళేశ్వరంలో..

రేగొండ: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో చిట్యాల సీఐ మల్లేష్ యాదవ్, రేగొండ ఎస్సై రవి కుమార్ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలోని చిట్యాల క్రాస్, రేపాక వద్ద విస్తృతంగా వాహనాల తనిఖీ చేశారు. అనుమానితులు కనిపిస్తే విచారించి, వారి అడ్రస్ పూర్తి వివరాలు సేకరిస్తున్నారు. వారి వెంట సివిల్, సీఆర్‌పీఎఫ్ పోలీసులు ఉన్నారు.

మహాముత్తారం: మండలంలోని యామన్‌పల్లి ప్రధాన చౌరస్తాలో కాటారం సీఐ నాగార్జునరావు ఆధ్వర్యంలో శనివారం వాహనాలు తనిఖీ చేపట్టారు. బస్సును ఆపి క్షుణ్ణంగా పరిశీలించారు. వాహనాల్లో మద్యం, డబ్బును తరలించకుండా చర్యలు తీసుకుంటున్నారు. అనంతరం సీఐ మాట్లాడుతూ.. ఎన్నికల సందర్భంగా గ్రామాల్లోకి ఎవరైనా ఆజ్ఞాత వ్యక్తులు వస్తే సమాచారం అందించాలని సూచించారు. సీఐ వెంట మహాముత్తారం ఎస్సై మహేందర్‌కుమార్, సీఆర్‌పీఎఫ్, సివిల్ పోలీసులు తదితరులు ఉన్నారు.

టేకుమట్ల: టేకుమట్ల–గర్మిళ్లపల్లి ప్రధాన రోడ్డులో పోలీసులు వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై గోగికారి ప్రసాద్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉంది కావున ప్రతీ ఒక్కరు ఎన్నికల నిబంధనలు పాటించాలన్నారు. ఆయన వెంట సివిల్, టీఎస్ఎస్పీ కానిస్టేబుళ్లు రమణ, రమేష్ ఉన్నారు.

కాళేశ్వరంలో..

కాళేశ్వరం: కాళేశ్వరం అంతరాష్ట్ర వంతెన బార్డర్ చెక్ పోస్టు వద్ద సీఐ రాజేశ్వర్‌రావు, ఎస్సై భవానిసేన్ ల ఆధ్వర్యంలో పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో శనివారం వాహనాల తనిఖీ చేపట్టారు. తెలంగాణ, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్‌లకు వచ్చిపోయే వాహనాలను నిలిపి తనిఖీలు, సోదాలు చేశారు. అనుమానితుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. వారి వెంట సివిల్, సీఆర్‌పీఎఫ్ పోలీసులు ఉన్నారు.

మైనర్లకు వాహనాలు ఇస్తే చర్యలు

కాటారం: మైనర్లకు ద్విచక్ర వాహనాలు ఇస్తే యజమానులపై చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్సై మ్యాక అభినవ్ హెచ్చరించారు. మండల కేంద్రంలో శనివారం రాత్రి వాహన తనిఖీలు చేపట్టారు. వాహనదారులకు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించి ధ్రువీకరణ పత్రాలు పరిశీలించారు. ఈ తనిఖీల్లో సివిల్, సీఆర్పీఎఫ్ పోలీసులు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ



రిజిస్టర్ తనిఖీ చేస్తున్న డాక్టర్ రవీందర్

గోవిందరావుపేట: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం జిల్లా టీబీ నియంత్రణ అధికారి డాక్టర్ రవీందర్ ఆకస్మికంగా తనిఖీ చే శారు. క్షయ బాధితుల రిజిస్టర్‌ను పరిశీలించారు. త్వరలో జరగబో ఏసీఎఫ్ క్యాంపులో తెమడ శాంపూల్స్‌ని ఆశ వర్కర్లు తేవాల్సిందిగా ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డాక్టర్ చంద్రకాంత్‌కి ఆదేశాలు జారీ చేశారు.

ఎస్సైగా పవన్‌కుమార్

కాటారం(మహదేవపూర్): మహదేవపూర్ ఎస్సైగా పవన్‌కుమార్ నియమితులయ్యారు. జిల్లా ఎస్పీ కిరణ్‌ఖారే ఆదేశాల మేరకు నూతన ఎస్సై పవన్‌కుమార్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎస్సైగా పని చేసిన ప్రసాద్‌ను ఏప్రిల్ 15న జిల్లా ఎస్పీ వీఆర్‌కు అటాచ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కాంగ్రెస్ నాయకుడు పోలీస్‌స్టేషన్‌లో డ్యాన్స్ చేసిన అంశంలో ఎస్సైతో పాటు మరో ఏడుగురు సిబ్బందిపై ఎస్పీ వేటు వేసిన విషయంలో విధితమే. కాగా భూపాలపల్లి పీఎస్‌లో విధులు నిర్వర్తిస్తున్న పవన్‌కుమార్‌ను మహదేవపూర్ ఎస్సైగా బదిలీ చేశారు.

బీజేపీతోనే గ్రామాల అభివృద్ధి



ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు

రేగొండ: బీజేపీతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ఆ పార్టీ మండల అధ్యక్షుడు దాసరి తిరుపతి రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని రాయపల్లి గ్రామంలో ఉపాధిహామీ కూలీలతో వరంగల్ బీజేపీ ఎంపీ అభ్యర్థి ఆరూరి రమేష్‌ను గెలిపించాలని కోరారు. ఉపాధిహామీకి ప్రత్యేక నిధులను కేటాయించడంతో పాటు, కనీస కూలీ రూ.300లకు పెంచాడని అన్నారు. రాబోయే కాలంలో దేశాన్ని మరింత ముందుకు తీసుకేళ్లాలంటే కేంద్రంలో నరేంద్ర మోదీ పాలన ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో నీటూరి శ్రీనివాస్, దాసరి అమృత రెడ్డి, శోభన్, దాట్ల రాజేందర్, నరేందర్, సాయి, శ్రీకాంత్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో హోం ఓటింగ్



రేంగొండ: హోం ఓటింగ్‌లో పాల్గొన్న అధికారులు



మల్హర్‌లో..

మల్హర్: ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 85 ఏళ్ల పైబడిన ఓటర్లు, దివ్యాంగులు ఇంటి వద్దేనే అవకాశం కల్పించారు. ఈ నేపథ్యంలో మండలంలోని దరఖాస్తు చేసుకోని ఆమోదం పొందిన ఏడుగురి ఇంటి వద్దకు ఎన్నికల అధికారులు చేరుకోని శనివారం ఓటింగ్ ప్రకియను ప్రారంభించారు. ఈ సందర్భంగా తాడిచర్ల 1, మల్లారం 1, పెద్దతూండ్లలో 1, రుద్రారం గ్రామంలో నాలుగు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు రిటర్నింగ్ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీం లీడర్ రవీందర్‌రెడ్డి, మండల రూట్ ఆఫీసర్ రాజశేఖర్, బీఎల్ఓలు అన్నపూర్ణ, స్వరూప, కుమరస్వామి, అజ్మత్ అలీ పాల్గొన్నారు.

రేగొండ: మండలంలోని పలు గ్రామాల్లో శనివారం హోం పోలింగ్ నిర్వహించారు. మండలంలో వృద్ధులు, దివ్యాంగులు ఇంటి వద్ద ఓటు వేసుకునే అవకాశం కల్పించాలని కోరుతూ 9 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో భాగంగా శనివారం ఎన్నికల అధికారులుగాఎంపీడీఓ వెంకటేశ్వర్‌రావు, ఆర్ఐ నరేష్ పాల్గొని వారికి పోలింగ్ నిర్వహించారు. మండల పరిధిలోని రామన్నగూడెంతండా, మడ్తపల్లి, లింగాల, రేపాక, రేగొండ, భాగిర్థిపేట, గూడెపల్లి గ్రామాల్లో ఉండగా వారందరూ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

దళిత బహుజనులకు అండగా ఉంటా..

ఎస్ఎస్ తాడ్వాయి: ఎంపీగా గెలిపిస్తే దళిత బహుజన కూలాలకు అండగా ఉంటానని స్వతంత్ర ఎంపీ అభ్యర్థి డాక్టర్ మైపతి అరుణ్‌కుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని తాడ్వాయిలో ప్రచారం నిర్వహించారు. మండలంలోని భూపతిపూర్ గ్రామంలో కారుకొండ సడాలమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దళిత బహుజన సామాజిక కులాలు లోక్‌సభ ఎన్నికల్లో ఆదివాసీలకు అండగా ఉండాలని కోరారు.